నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలు పాటించాలి

కలెక్టర్ వీపీ గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మార్చి 22: నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ కేంద్రాల్లో వసతులు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల విధులు తదితర అంశాలపై ఏఆర్‌వోలు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లతో స్థానిక ఐటీడీవోసీలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించాల్సిన పత్రాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు వినోద్, సన్యాసయ్య, శ్రీనివాస్, రాజేశ్వరి, గణేశ్, శ్రీనివాస్, కే.శ్రీరామ్, అరుణ పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగానే 'బీపాస్'

మామిళ్లగూడెం, మార్చి 22: టీఎస్ బీపాస్ విధానం ద్వారా నిబంధనలు పరిశీలించిన అనంతరం నిర్ణీత సమయంలోగానే నిర్మాణ అనుమతులకు ఆమోదం తెలుపుతున్నామని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి ఆయన మాట్లాడారు. లే అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా నిబంధనల మేరకు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.

పాఠశాలను సందర్శించిన కలెక్టర్

కూసుమంచి, మార్చి 22: మండలంలోని పెరికసింగారం ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ వీపీ గౌతం శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి వసతులను, సమస్యలను కలెక్టర్‌కు హెచ్ఎం విజయలక్ష్మి వివరించారు. మండలంలోని జుఝుల్‌రావుపేటలోగల పల్లె దవాఖానాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆర్.రాజేశ్వరి, చంద్రమౌళి, వెంకటరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వేణుగోపాల్, సురేశ్, వాణి, అపర్ణ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

చింతకానిలో అధికారులకు సూచనలిస్తున్న జడ్పీ సీఈవో వినోద్

చింతకాని, మార్చి 22: మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జడ్పీ సీఈవో ఎస్.వినోద్ శుక్రవారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. తహసీల్దార్ ఎన్.రమేశ్, ఎంపీడీవో రామయ్య, పంచాయతి కార్యదర్శులు షేక్ సైదులు, మరీదు రాధిక, నిఖిల్, నున్నా ధనలక్ష్మి, వల్లంకొండ మురళి, బాబూరావు, జయశ్రీ పాల్గొన్నారు.

బోనకల్లు, మార్చి 22: ఎండులు పెరుగుతున్నందున పార్లమెంవ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేయాలని ఖమ్మం ఆర్డీవో గణేష్ అన్నారు. మండలంలోని సెక్టోరల్ అధికారులు, సిబ్బందితో శుక్రవారం తహసీల్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. తహసీల్ పున్నం చందర్, ఎంపీడీవో ఎల్.రాజు, ఏసీడీపీవో వీరభద్రమ్మ, గిర్దావర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ముగిసిన 'శ్రీచైతన్య మహోత్సవ్'

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని, నిర్వాహకులు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఖమ్మం రూరల్, మార్చి 22: మండలంలోని పొన్నెకల్లులో శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల మహోత్సవ్ శుక్రవారం ముగిసింది. ముగింపు వేడుకలను ముఖ్య అతిథి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. గాయని రాం మిర్యాల ఆధ్వర్యంలో తన గానంతో అలరించారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి గీతిక, డైరెక్టర్ శ్రీవిద్య, సీఈవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పన్నాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కేజ్రీవాల్ అరెస్టుతో మోదీ పతనం ప్రారంభం

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు

మామిళ్లగూడెం, మార్చి 22: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టుతో దేశంలో ప్రధాని మోదీ పతనం ప్రారంభమైందని అఖిలపక్ష నాయకులు ధ్వజం ఎత్తారు. కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆప్ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు అధ్యక్షతన ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిలపక్ష నాయకులు, ఇండియా కూటమి బాధ్యులు మాట్లాడారు. ఎన్నికల్లో నెగ్గాలనే పాసిస్టు ఆలోచనతో ప్రధాని మోదీ ఉన్నారని ఆరోపించారు. నల్లమోతు తిరుమలరావు, పొన్నం వెంకటేశ్వరరావు, మహమ్మద్ జావేద్, గోకినపల్లి వెంకటేశ్వరరావు, జితేందర్‌రెడ్డి, జంగిపల్లి రవి, ఖాసీం, పసుమర్తి శ్రీనివాస్, సిద్దెల రాంబాబు, తాటి వెంకటేశ్వర్లు, ఝాన్సీ, విక్రమ్, గోపాల్, సీవై పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'యశోద'లో మోకాలికి అద్భుతమైన చికిత్స

మాట్లాడుతున్న డాక్టర్ సునీల్

ఖమ్మం సిటీ, మార్చి 22: హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో మోకాలు సమస్యలకు అద్భుతమైన చికిత్స అందుబాటులోకి వచ్చిందని రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, కీహోల్ ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు మోకాళ్లకు సంబంధించి సుమారు 15వేలకు పైగా ఆపరేషన్లు చేశామన్నారు. వాటిల్లో 400కుపైగా రోబోటిక్ సర్జరీలు ఉన్నాయని తెలిపారు. మోకాళ్లు అరిగిపోయిన వారికి ఆపరేషన్లు చేస్తే ఎలాంటి ఇబ్బందీ ఉండదన్నారు. ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. మొదటి, రెండు స్టేజీల్లో ఇంజక్షన్లు సరిపోతాయన్నారు. ఆ తర్వాత మోకాళ్ల మార్పిడి చాలా సులువుగా సక్సెస్ అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సునీల్ విజ్ఞప్తి చేశారు.

బ్యాడ్మింటన్‌లో అదనపు ఎస్పీ వెంకట్రావుకు కాంస్యం

సాధించిన పతకాలతో పోలీసు అధికారులు

ఖమ్మం సిటీ, మార్చి 22: ఆల్ ఇండియా పోలీసు బ్యాడ్మింటన్ పోటీల్లో అడిషనల్ ఎస్పీ ఘంటా వెంకట్రావు కాంస్య పతకాన్ని గెల్చుకున్నారు. ఈ నెల 17 నుంచి హైదరాబాద్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆయన అరుదైన ఘనతను సాధించారు. సింగిల్స్ 55 కేజీల విభాగంలో కాంస్యంతోపాటు డబుల్స్‌లోనూ గెజిటెడ్ ఆఫీసర్స్ కేటగిరీ (55 కేజీల విభాగం)లో వరంగల్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ఎం.జితేందర్‌తో కలిసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. దీంతో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న ఘంటా వెంకట్రావుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు తమ్మినేని వెంకట్రావు, కార్యదర్శి ఉప్పల్‌రెడ్డి, ట్రెజరర్ చంద్రశేఖర్‌రావు, ప్యాట్రన్స్, జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరి సునీల్ రెడ్డి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

'భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి'

రఘునాథపాలెం, మార్చి 22: భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని డీవైఎఫ్ఐ నాయకుడు చింతల రమేశ్ కోరారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మండలంలోని చిమ్మపూడిలో శుక్రవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. దొంతెబోయిన వెంకటేశ్, గణేశ్, నవీన్, వెంకటేశ్, సందీప్, ససీర్, శ్రీరామ్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిని సందర్శించిన శిక్షణ కలెక్టర్లు

పెద్దాసుపత్రిని పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్లు

ఖమ్మం సిటీ, మార్చి 22: జిల్లా సార్వజనీన ఆసుపత్రిని శిక్షణ కలెక్టర్లు మయాంక్ సింగ్ అగర్వాల్, రుతురాజ్ మార్కొండ శుక్రవారం సందర్శించారు. బ్లడ్‌బ్యాంక్‌కు వెళ్లిన వారు.. అందుబాటులో ఉన్న రక్తపు నిల్వలు, వాటి రికార్డులను, వైద్య సేవలు, సరఫరా చేస్తున్న ఆహారం వంటి విషయాల గురించి ఆరా తీశారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బీ.కిరణ్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో బ్లూస్టార్ ఎక్స్‌క్లూజివ్ షోరూం ప్రారంభం

షోరూమును ప్రారంభిస్తున్న కంపెనీ ఆర్ఎం

ఖమ్మం, మార్చి 22: ప్రముఖ ఏసీ కంపెనీ బ్లూస్టార్ తన ఎక్స్‌క్లూజివ్ షోరూమును ఖమ్మంలో ప్రారంభించింది. నగరంలోని బైపాస్ రోడ్డులో స్వాతి ఎంటర్‌ప్రైజస్ ఏర్పాటు చేసిన ఈ బ్లూస్టార్ షోరూమును కంపెనీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రీజినల్ మేనేజర్ ఏఆర్‌కే ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. చల్లదనానికి సంబంధించిన అన్ని పరికరాలూ తమ షోరూములో లభిస్తాయని అన్నారు. ఫ్రిజ్‌లు, ఏసీలలో తమ కంపెను మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఖమ్మం బ్రాంచ్ అధినేత ధనల ప్రసాద్, కంపెనీ బ్రాంచ్ మేనేజర్ యూసుఫ్, సేల్స్ మేనేజర్ స్వప్నిల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళలను గౌరవించాలి

ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో మాట్లాడుతున్న సీఐ అంజలి

మామిళ్లగూడెం, మార్చి 22: సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని రాష్ట్ర మహిళా భద్రతా విభాగం సైకాలజిస్ట్ డాక్టర్ గీతా చల్లా సూచించారు. మహిళలను వివిధ పద్ధతుల్లో వేధించిన వారిని జిల్లాల వారీగా గుర్తించి రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ప్రధాన కార్యాలయం (షీ టీమ్స్) నుంచి శుక్రవారం ఆయా జిల్లా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఖమ్మం నుంచి సీఐ అంజలి, షీటీమ్ బాధ్యులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వేంసూరు : అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

సత్తుపల్లి, మార్చి 22: గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, రక్తహీనత సమస్యలు రావని కిష్టారం సెక్టార్ సూపర్‌వైజర్ రజని అన్నారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో పానెం రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ వారోత్సవాల్లో సూపర్‌వైజర్ రజని మాట్లాడారు. టీచర్లు ఉదయశ్రీ, విజయమ్మ, ఉష, వెంకటమ్మ, సత్యవతి, రజని, ఆయా నాగేంద్ర, గర్భిణులు పాల్గొన్నారు.

వేంసూరు, మార్చి 22: మండలంధిలోని అడసర్లపాడు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవానీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీవో కొండమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఎన్.పద్మ, ఎం.విజయకుమారి, ఎల్.శాలిని, పీ.వెంకటమ్మ్రి, వి.నిర్మల, మధుర వాణీ, జే.జయమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, మార్చి 22: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషణ పక్షోత్సవాన్ని ఐసీడీఎస్ అధికారులు నిర్వహించారు. ఏసీడీపీవో కనకదుర్గ, సుబ్లేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వసుంధర పాల్గొన్నారు.

మధిర, మార్చి 22: పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సీడీపీవో శారదాశాంతి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని సిరిపురం రైతు వేదికలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఏసీడీపీవో కృష్ణశ్రీ, హెల్త్ సూపర్‌వైజర్ భాస్కర్‌రావు, సూపర్‌వైజర్లు శిశషర్మిలాదేవి, మాలతి, బీజాన్‌బీ, జ్యోతి, సుజాత, అన్నపూర్ణమ్మ, సరిత, సుజాత, హెల్త్‌సూపర్‌వైజర్ భాస్కర్‌రావు, ఏఎన్ఎంలు సుజాత, ఝాన్సీ పాల్గొన్నారు.

కల్లూరు, మార్చి 22 : మండల పరిధిలోని చిన్నకోరుకొండి సెక్టార్ పరిధిలోని పెద్దకోరుకొండి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ వారోత్సవాలు నిర్వహించారు.

మంత్రి తుమ్మల వాహనం తనిఖీ

మంత్రి వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

మధిర, మార్చి 22: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాహనాన్ని ఎన్నికల నిఘా అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. మధిర–ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్దనున్న ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద మంత్రి కారును తనిఖీ చేశారు.

22ఎస్‌పీఎల్03ః లే అవుట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సత్యప్రసాద్
లే అవుట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

సత్తుపల్లి, మార్చి 22 : పట్టణంలోని కాకర్లపల్లి రోడ్‌లో గరికపాటి ఆంజనేయ ప్రసాద్, గౌతమ్ స్కూల్ రోడ్‌లో తుమ్మూరు ప్రతాపరెడ్డి లే అవుట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఈ మేరకు ఆ లే అవుట్ల స్థలాన్ని పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రవిబాబు, సిబ్బంది ఉన్నారు.

భద్రాద్రికి రామభక్తుల పాదయాత్ర

కల్లూరు, మార్చి 22: మండల పరిధిలోని పుల్లయ్యబంజర గ్రామానికి చెందిన 110 మంది రామభక్తులు గోటి తలంబ్రాలతో శుక్రవారం భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. తెల్లవారుజామున ఐదు గంటలకు పుల్లయ్యబంజర్ నుంచి పడమటి లోకవరం మీదుగా అన్నారు.గూడెం నుంచి భద్రాచలం హైవే రోడ్డు మీదుగా వెళ్తున్నారు. స్వామివారి కల్యాణం సందర్భంగా గోటి తలంబ్రాలను సమర్పించనున్నారు.

పెనుబల్లిలో కంటి వైద్యశిబిరం

పెనుబల్లి, మార్చి 22: పెనుబల్లి శ్రీరాజసాయిమందిరం ఆధ్వర్యంలో ఖమ్మం మమత మెడికల్ కాలేజ్ అండ్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు పెనుబల్లిలోని పల్లపోతుల సావిత్రి రామకృష్ణారావు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం మెగా కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 350 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. జన్నారెడ్డి విజయనరసింహారెడ్డి, డాక్టర్ కే.సాయిఅభి, డాక్టర్ కే.సాయిఅభినందన్, డాక్టర్ సాయితేజ, డాక్టర్ మానస, డాక్టర్ సదానందం, కే.ప్రశాంత్, బీ. వాసు, జీ.గోపి, ఎన్.సైదమ్మ, మౌనితకుమారి, వంగ నిరంజన్, ఎస్.కే.చాంద్‌సాబ్, శ్రీను, నరసింహారావు, భీమిరెడ్డి శ్యామల, శిరీష, డాక్టర్ వెంకట్ పాల్గొన్నారు.

విశ్వశాంతిలో ప్రపంచ జల దినోత్సవం

సత్తుపల్లి, మార్చి 22 : పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తి కళాశాల సందర్శన

సత్తుపల్లి రూరల్, మార్చి 22: మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలను స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ట్రైనింగ్ తెలంగాణ సెక్రటరీ ఎ.పుల్లయ్య శుక్రవారం సందర్శించారు. కళాశాలలో అన్ని వసతులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

సత్తుపల్లి రూరల్, మార్చి 22: మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ బ్రాంచిలు, డిప్లొమా, ఎంబీఏ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ రామకృష్ణారావు, దాసరి ప్రభాకర్‌రెడ్డి, ఊటుకూరి శేషారత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

వైరారూరల్, మార్చి 22: వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. సరిహద్దు రాష్ట్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నెల 25న జాతర జరగనున్నది. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ శశిరేఖ, ఈవో వెంకటసాంబశివరావు పర్యవేక్షిస్తున్నారు.

కొండపై ఉపవాస ప్రార్థన

వైరారూరల్, మార్చి 22 : వైరా మండలం రెబ్బవరం క్రైస్తవ విచారణ పరిధిలో గల కొండకొడిమ గుట్టపై శుక్రవారం ప్రత్యేక ఉపవాస ప్రార్థన జరిగింది. దీనిలో వివిధ గ్రామాల నుంచి క్రైస్తవ భక్తులు హాజరయ్యారు. రెబ్బవరం విచారణ కర్తలు రూబేను ఫాదర్, పాలడుగు ఫాదర్, ప్రసాద్ పరిశుద్ధ ప్రార్థన కార్యక్రమాలను నడిపించారు. దారా వెంకటయ్య, దారా జోకోబు, దారా ప్రసాద్, చల్లా గోపి, చల్లా రాధాకృష్ణ, దారా రాధాకృష్ణ, శ్రీను, రమేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు వృథా!

వైరారూరల్, మార్చి 22: వైరా మండలం ముసలిమడుగులో మిషన్ భగీరథ పైపువాల్ ఫెయిల్ కావడంతో గత మూడ్రోజులుగా నీరు వృథాగా పోతున్నది. దీంతో గ్రామానికి తాగునీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పొద్దున పొగమంచు.. మధ్యాహ్నం మంటలు

పెనుబల్లి, మార్చి 22 : పొద్దున్నే పొగమంచుతో మధ్యాహ్నం మండే ఎండలతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. శుక్రవారం ఉదయం గ్రామీణ ప్రాంతాల్లో పొగమంచు కమ్మేయడంతో వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. అయితే మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉండడంతో చెట్టునీడ కోసం పరుగులు పెట్టారు.

కోడిపందేరాయుళ్ల అరెస్టు

పెనుబల్లి, మార్చి 22 : మండలంలోని లంకపల్లి గ్రామ శివారులో కోడిపందేల స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.4 వేల నగదు, రెండు కోడిపుంజులు, రెండు కోడికత్తులు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

కారేపల్లి, మార్చి 22: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రామగోపిని సస్పెండ్ చేస్తూ డీఈవో శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో జయరాజు తెలిపారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పాఠశాల రిజిస్టర్లలో సాధారణ సెలవులు పెట్టి తరచూ విదేశాలకు వెళ్లివస్తున్నట్లు ఆరోపణలు రావడంతో డీఈవో ఆదేశాలతో విచారణ చేపట్టి నివేదికను పంపినట్లు చెప్పారు. సస్పెండ్ చేస్తూ డీఈవో పంపిన ఉత్తర్వులను సంబంధిత ఉపాధ్యాయుడికి అందజేసినట్లు పేర్కొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

వైరాటౌన్, మార్చి 22 : స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని, దానికోసం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టాలని తెలుగుదేశం జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, తెలుగు రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్, రాష్ట్ర నాయకుడు వెంకటరామారావు అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

సారా విక్రేతల అరెస్ట్

వైరాటౌన్, మార్చి 22: నాటుసారాను సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 11లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు వైరా ఎక్సైజ్ సీఐ జి.మమత తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కల్లూరు మండలం రాళ్ళబంజరకు చెందిన వ్యక్తులు సారా తయారుచేసి వైరా మండలం మల్లూర్‌తండాకు సరఫరా చేస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈక్రమంలో ద్విచక్ర వాహనంతోపాటు 11 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేలోతు కృష్ణ, ధరావత్ రాముపై కేసు నమోదు చేశామన్నారు. వారిని తల్లాడ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎస్సైలు సాయిరాం, రతన్‌ప్రసాద్‌రెడ్డి, సిబ్బంది సీతారాం, రవి, నాగేశ్వరరావు, శ్రావణ్ పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్లు లేకుంటే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఏసీపీ

మామిళ్లగూడెం, మార్చి 22: నగరంలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు రోడ్డుపైకి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం చేపట్టిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 13 బైకులపై మోటారు వాహనాల చట్టంలోని 420/511 సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

రైతులకు అందుబాటులో సొసైటీ సేవలు

కారేపల్లి, మార్చి 22 : కారేపల్లి విశాల సహకార పరపతి సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతుకు సొసైటీ సేవలు అందుతున్నాయని చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం జరిగింది. వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, డైరెక్టర్లు ఐలయ్య, రోశయ్య, హీరాలాల్, ఉపేందర్ పాల్గొన్నారు.

సీతారాంపురంలో ఆయుర్వేద వైద్యశిబిరం

కారేపల్లి, మార్చి 22: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మండల ఆయుర్వేద వైద్యాధికారి తన్మయ్ మాట్లాడుతూ ఆయుర్వేదంలో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యసిబ్బంది స్వాతి, విద్య, శారద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఇసుక వేలం పాట

ఎర్రుపాలెం, మార్చి 22: స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకకు శనివారం వేలం పాట వేయనున్నట్లు తహసీల్దార్ ఎం.ఉషాశారద ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం, మార్చి 22: మండలంలోని అయ్యవారిగూడెం సొసైటీ సభ్యుడైన నరసింహాపురం గ్రామ రైతు గాంతల శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందారు. అతడి భార్య వెంకట్రావమ్మకు బీమా నగదు రూ.50వేలను సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు శుక్రవారం స్థానిక డీసీసీబీ కార్యాలయంలో అందించారు. మేనేజర్ వీరభద్రం, అసిస్టెంట్ మేనేజర్లు నాగలక్ష్మి, భానుప్రియ, సూపర్‌వైజర్ మహేష్, డైరెక్టర్ యరమల శ్రీనివాసరెడ్డి, సీఈవో మోహన్‌రావు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి

బోనకల్లు, మార్చి 22: మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు కొండ్రు సాంబయ్య(110) శుక్రవారం మృతిచెందాడు. ఆయన 1914లో జన్మించాడు. రైల్వేలో ఉద్యోగం చేశాడు. సాంబయ్యకు నలుగురు కుమార్తెలు, కుమారుడు సంతానం. 14 మంది మనుమలు, మునిమనుమలు ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

ఖమ్మం రూరల్, మార్చి 22: మండలంలోని దారేడు గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల శిబిరాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు డాక్టర్ అరుణ శుక్రవారం ప్రారంభించారు. మండల పశు వైద్యుడు అనంతుల హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్న్‌షిప్ వైద్య విద్యార్థులు అమర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై సదస్సు

బోనకల్లు, మార్చి 22: బాలల హక్కులపై అవగాహన సదస్సును ఎఫర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ పున్నం చందర్ శుక్రవారం నిర్వహించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థతో కలిగే నష్టాలను వివరించారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ పుల్లయ్య, వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, సూపరిండెంట్ నరేందర్, 'ఎఫర్ట్' కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై యువకుడి మృతదేహం

మధిర, మార్చి 22: రైలు కింద పడి వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు.. మధిర రైల్వేస్టేషన్ సమీపంలో 529/12-14 కిలోమీటర్ వద్ద దిగువ మెయిన్ లైన్ రైలు పట్టాలపై గుర్తుతెలియని యువకుడి(20) మృతదేహం ఉంది. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు, ఆధారాలు దొరకలేదు. రైలు నుంచి జారిపడి చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్ సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మధిర జీఆర్‌పీ అవుట్ పోస్ట్ ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తి వివరాలు తెలిసిన వారు 8712658589, 8712658607 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా యావత్ సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ **మరిపెడ బంగ్లా బ్రాంచ్** గారి వద్ద **లకావత్ సీతమ్మ,** D/o. **బాణోతు బోయద,** వయస్సు : 50సం||లు, ఇ.నెం. 1-4, లకవత్ తండా, చంద్రు తండా, పాతర్లపాడు, తిరుమలాయపాలెం మండలం లోన్ కొరకు మరిపెడ బంగ్లా బ్రాంచ్ నందు ధరకాస్తు చేసుకొని వున్నారు. ఇట్టి లోన్ కొరకు **డాక్యుమెంట్ నెం. 10140/2021,** సబ్ రిజిస్ట్రార్ ఖమ్మం రూరల్ దానిని మా బ్రాంచ్ నందు ఇచ్చినారు దానికి సంబంధించిన లింక్ **డాక్యుమెంట్ దస్తావేజు నెం. 4858/2011 మరియు 4859/2011,** ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్మెంట్ దస్తావేజు నెం. S.R.O. Sub Registrar, Khammam రూరల్ 18, మార్చి, 2023న ఎక్కడో పోయినదని తెలిపినారు. S.H.O. ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ నుండి మిస్సింగ్ లాస్ట్ సర్టిఫికెట్ తేది. 22 మార్చి, 2024 పొందివున్నారు. కావున ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు క్లెయిమ్ ఉన్నచో 5 రోజుల్లోపు క్రింద చూపిన అడ్రస్‌కు లిఖిత పూర్వకంగా తెలుపగలరు. తదుపరి అభ్యంతరములు చెల్లనేరవు.

<u>**షెడ్యూలు ఆస్తి :**</u> ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిష్టారు మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం రెవిన్యూ, పెద్దతండ గ్రామ పంచాయితి పరిధిలో గల గ్రామ పంచాయితి ఇ.నెం. 9-70 గల ఇంటికి సంబంధించిన ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం : 133-08 చ||గ|| = 111-26 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 10140/2021,** గల అట్టి స్థిరాస్తికు హద్దులు : **తూర్పు :** శాంతి గారి గృహము, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** బుచ్చి గారి గృహము, **దక్షిణము :** బాణోత్ బుజ్జి, W/o. రెడ్యానాయక్ గారి గృహము.

దండా సుధాకర్ రావు, అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9399311809

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **లంజపల్లి రాములు** S/o : బజారయ్య, **వయస్సు :** 41సం||లు, **వృత్తి :** డ్రైవర్, **నివాసం :** ఇ.నెం.5-2-246/113, ముస్తఫానగర్-రామకృష్ణనగర్,ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

<u>**షెడ్యూలు ఆస్తి :**</u> ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం సబ్ జిల్లా, ఖమ్మం అర్బన్ మండలము,ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ధంసలాపురం రెవిన్యూ సర్వే నెంబర్: 774,776 మరియు 779 మింజుమలే, ప్లాట్ నెంబరు 66/1, విస్తీర్ణము :196-66 చ||గ|| = 164-42 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 10718/2021** గల విక్రయాస్తినకు హద్దులు : **తూర్పు :** 30'.0" వెడల్పు గల రోడ్డు, **పడమర :** ప్లాటు నెంబరు 67/1, **ఉత్తరం :** 33'.0" వెడల్పు గల రోడ్డు, **దక్షిణము :** బత్తుల అంజయ్య మరియు గాదె అంజయ్య గారల భూమి.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **శ్రీ సపావట్ సురేష్,** S/o : **మంగీలాల్, వయస్సు :** 27 సం||లు, **వృత్తి :** ప్రభుత్వ టీచర్, **నివాసం :** ఇ.నెం. 5-131, నెమలిపురి తండా గ్రామం, కామేపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

<u>**షెడ్యూలు ఆస్తి :**</u> ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, ఇల్లందు సబ్ రిజిష్ట్రారు గారి అధికార పరిధిలో సింగరేణి మండలం, సింగరేణి గ్రామ పంచాయితీ, సింగరేణి గ్రామ సర్వే నెం. 39/అ మరియు 40 నకు సంబంధించిన ప్లాట్ నెం. 44నకు సంబంధించిన దస్తావేజు నెం. 2935/2012 దాఖలా ఖాళీ స్థలం మిం.లే. విస్తీర్ణం : 200 చ||గ|| లేదా 167.22 చ||మీ|| **డాక్యుమెంట్ నెం. 928/2013,** గల అట్టి స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** ప్లాట్ నెం. 35 కలదు. **పడమర :** 25 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 45 కలదు, **దక్షిణము :** ప్లాట్ నెం. 43 కలదు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **చింతల భూలక్ష్మి,** W/o : **మరియబాబు, వయస్సు :** 32 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 9-127/ఎ, హనుమాన్ బజారు ఏరియా, వైరా గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

<u>**షెడ్యూలు ఆస్తి :**</u> ఖమ్మం జిల్లా రిజిష్ట్రారు వారి ఇలాఖా, వైరా సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా, వైరా మండలం, వైరా మండల పరిషత్, సోమవరం (వైరా) గ్రామ పంచాయితీలో చేరిన సోమవరం శివారు వైరా గ్రామములో 8వ వార్డులో 8-75 నెంబరు ఇంటికి చెందిన నివేశన స్థలము 439.31 చ||గ|| మింజుమలె పడమర వైపు 104 చ||గ||, ఇందుకు చ||మీ|| 86.95. **డాక్యుమెంట్ నెం. 1735/2018,** గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు :** నాకు గల అనగా దుగ్గిరాల పుష్పావతికి మిగిలిన 8-75 నెంబరుగల ఇల్లు, స్థలము, (54 అడుగులు), **దక్షిణం :** ఇతరుల స్థలము (16.5 అడుగులు), **పడమర :** దుగ్గిరాల బాలాజీ గారి ఖాళీ స్థలము (54 అడుగులు), **ఉత్తరం :** గ్రామ పంచాయితీ వారి సి.సి. రోడ్డు (18.25 అడుగులు).

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616